మెదక్ 13వ వార్డులో రోడ్డు షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట: బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులతో పద్మాదేవేందర్‌రెడ్డి

అన్నివర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే..

● మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ● ఆడబిడ్డగా ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని విజ్ఞప్తి

మెదక్ మున్సిపాలిటీ/చిన్నశంకరంపేట, నవంబర్ 24: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 4, 11, 12, 18వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, ఆయా వార్డుల కౌన్సిలర్లు నర్మద యాదవ్, సమీయొద్దీన్, సులోచనలతో కలిసి పద్మారెడ్డి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అన్ని రంగాల్లో మెదక్‌ను అభివృద్ధి చేస్తానని, ఒక ఆడబిడ్డగా ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ రాగి అశోక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్, గడ్డమీది కృష్ణాగౌడ్, నాయకులు ప్రభురెడ్డి, శ్రీధర్‌యాదవ్, మధుసూదన్‌రావు, దుర్గప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

చిన్నశంకరంపేట మండలం భాగీర్థిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, గౌడ సంఘం సభ్యులు శుక్రవారం సూరారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ నాయకులు వెంకటేశ్, సత్యనారాయణ, మహేశ్, రాజు, బాబు పర్వతాలు, గౌడ సంఘం సభ్యులకు పద్మాదేవేందర్‌రెడ్డి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు. పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు, మ్యాడం బాలకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, సర్పంచ్ దయానంద్, ఎంపీటీసీ అనురాధ, సింగిల్‌విండో చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మెదక్ గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

● ఇంటింటా ఎన్నికల ప్రచారంలో రామాయపేట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

రామాయంపేట/నిజాంపేట/రామాయంపేట రూరల్/చిన్నశంకరంపేట/మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 24: మెదక్ గడ్డ.. బీఆర్ఎస్ పార్టీ అడ్డా.. అని, మెదక్ నియోజకవర్గంలో కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మళ్లీ విజయం సాధిస్తారని రామాయపేట మాజీ ఎంపీపీ, ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్‌లోని 3వ, 4వ, 9వ వార్డులతో పాటు కేసీఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్టి యాదగిరితో కలిసి ఆమె గడప గడపకూ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, యాదగిరి, చంద్రం, కాసర్ల రమేశ్, భరత్, నగేశ్, రవి, దాసరి వెంకటి పాల్గొన్నారు.

☛ చిన్నశంకరంపేట మండలంలోని టి.మాందాపూర్, చిన్నశంకరంపేట, శాలిపేట తదితర గ్రామాల్లో శుక్రవారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా సర్పంచులు భిక్షపతిగౌడ్, పోచయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

☛ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఎంపీపీ సిద్ధిరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని నస్కల్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్గయ్య, వార్డు సభ్యులు నవీన్, హాబీబ్, నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వామి గౌడ్, లింగం, లింగంగౌడ్, విజయ్, సత్యం, కిషన్, బాలయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

☛ రామాయంపేట మండలం దామరచెర్వు, రాయిలాపూర్, కాట్రియాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి, కార్యక్రమంలో కాట్రియాల సర్పంచ్ మైలార్యం శ్యాములు, దామరచెర్వు, రాయిలాపూర్ బీఆర్ఎస్ నాయకులు పాకాల చంద్రశేఖర్‌రావు, సార్గు సత్య నారాయణ, పిట్ల స్వామి, కర్రొళ్ల నర్సింలు, కుస్తి రాజు, నరేశ్ పాల్గొన్నారు.

☛ మెదక్ మండలంలోని మక్తా భూపతిపూర్ శుక్రవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, సిద్ధయ్య, బాలయ్య, యాదగిరి, నారాయణ, లక్ష్మయ్య, పోచగౌడ్, సత్తయ్య, అంజయ్య, వెంకటి పాల్గొన్నారు.

రామాయంపేట మూడో వార్డులో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి

నిజాంపేట: నస్కల్‌లో ఇంటింటికీ ప్రచారంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు

చిన్నశంకరంపేట శాలిపేటలో ప్రజలకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్న సర్పంచ్ పోచయ్య

మెదక్: మక్తాభూపతిపూర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రామాయంపేట రూరల్ కాట్రియాలలో సర్పంచ్ శ్యాములు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం


చిన్నశంకరంపేట టి.మాందాపూర్‌లో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ భిక్షపతిగౌడ్

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా అదనపు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు

జిల్లాలో వంద శాతం ఓటింగ్ లక్ష్యం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 24: జిల్లాలో వంద శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకెళ్లాలని జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సాధారణ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా శుక్రవారం ఐడీవోసీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 30న ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

మెదక్: బీజేపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 24: జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు అంకం కృష్ణతోపాటు సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో 'ఇఫ్కో' డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంకం కృష్ణతోపాటు, కార్యకర్తలకు దేవేందర్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మెదక్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, లక్ష్మీనారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాగి అశోక్, నరేశ్, చంద్రమోహన్‌గౌడ్, వేణు పాల్గొన్నారు.

నిజాంపేట: జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ సత్యనారయణ

పీఏపీఎస్ మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్‌లో చేరిక

నిజాంపేట,నవంబర్24: రజాక్‌పల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, కల్వకుంట పీఏపీఎస్ మాజీ వైస్ చైర్మన్ సత్యనారయణ శుక్రవారం హైదరాబాద్‌లోని పద్మాదేవేందర్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ మెదక్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ మేరకు సత్యనాయణకుకు గులాబీ కండువా కప్పి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని, ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలనుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అబ్దుల్ ఆజీజ్, రజాక్‌పల్లి గ్రామ అధ్యక్షుడు కనకరాజు తదితరులు ఉన్నారు.